## ఘనపూర్ మండలానికి గోదావరి జలాలు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## పోలీసుల పరిశీలనలో బిఆర్ఎస్ సభ అనుమతి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 105 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 13 ఏప్రిల్ 2025



# కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

- ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు
- ట్వీట్ చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,12(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని వివరాలు 2లో

# శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

- మాతృభూమికిసే చేసేందుకు శివాజీ స్ఫూర్తి రావాలి
- కేంద్రహోంమంత్రి అమిత్ షా



**ముంబై,12(పీసీడబ్ల్యూ న్యూస్):** ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్య క్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్‌ని మహా రాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, వివరాలు 2లో



# వనజీవి మృతికి ప్రధాని దిగ్భ్రాంతి

- సంతాపం తెలుపుతు ఎక్స్‌లో పోస్ట్

**న్యూఢిల్లీ,12(పీసీడబ్ల్యూ న్యూస్):** పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు వివరాలు 2లో

# హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర

- హనమత్ జయంతి సందర్భంగా ర్యాలీ
- గౌలిగూడ నుంచి తాడ్బండ్ వరకు యాత్ర
- ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్
- తాడ్‌బండ్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా



# ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

- కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం
- విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్



# వనజీవి రామయ్య మృతికి పలువురు సంతాపం

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఇరు రాష్ట్రాల సిఎంలు



**హైదరాబాద్,12(పీసీడబ్ల్యూ న్యూస్):**వనజీవి రామయ్య మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మరణ వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మాజీ సిఎం కెసిఆర్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రకృతి లేనిదే మనుగడ లేదని బలంగా నమ్మిన వ్యక్తి ఆయన అని చెప్పారు. వ్యక్తిగా మొక్కలు నాటి సమాజాన్నే ప్రభావితం చేసిన వ్యక్తి రామయ్య అన్నారు. ఆయన మరణం సమాజానికి తీరని లోటు– అని పేర్కొన్నారు. రామయ్య సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శమన్నారు. వివరాలు 2లో



# దేశంలో ఉగ్రదాడులు జరిగే ప్రమాదం

రాణాను విచారిస్తున్న సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక

# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

- ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు
- గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి
- కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
- రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి
- తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య




**తిరుపతి,12(పీసీడబ్ల్యూ న్యూస్):** జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీ లకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో వివరాలు 2లో

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు..?

- పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,12(పీసీడబ్ల్యూ న్యూస్):**

2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి వివరాలు 2లో



# దమ్ముంటే ఆ ఎంపి ఎవరో చెప్పండి

- కెటిఆర్‌కు ఎంపి డికె అరుణ సవాల్



**హైదరాబాద్,12(పీసీడబ్ల్యూ న్యూస్):**

సెం ట్రల్ యూనివర్సిటీ సమీపంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతోంది.. మాజీ మంత్రి కేటీఆర్ ఈ వ్యవహారంలో కాంగ్రెస్, బీజేపీపై ఆరోపణలు గుప్పి ంచారు.. సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూనే.. ఓ బీజేపీ ఎంపీకి వివరాలు 2లో

## కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీ–÷–వట్ చివర్లో, 'ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!' అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని – అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

## వనజీవి మృతికి ప్రధాని దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. లక్షలాది మొక్కలు నాటడానికి, వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ రాసుకొచ్చారు.

## దమ్ముంటే ఆ ఎంపి ఎవరో చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

కూడా సంబంధం ఉందని కామెంట్ చేశారు.. ఈ నేపథ్యంలో కేటీఆర్‌పై బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేటీఆర్ కి దమ్ముంటే ఆ ఎంపీ పేరు చెప్పాలి కదా అని సవాల్ చేశారు.. ఎవరి గురించి మాట్లాడాడో చెప్పకుండా... ఒక ఎంపీ అని గాలివార్త చెప్తే సరిపోదు కదా. అని నిలదీశారు.. దక్షిణాదిపై భారతీయ జనతా పార్టీ ఫోకస్ పెట్టింది.. తెలంగాణలో మొన్న ఎన్నికల్లో విజయవంతంగా ఎనిమిది మంది ఎంపీలు గెలిచాం... ఆంధ్రాలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారన్న డీకే అరుణ.. ఆంధ్రలో ఎన్డీఏ ప్రభుత్వం ఉంది... తెలంగాణలో బీజేపీ స్వతంత్రంగా అధికారంలోకి రాబోతుందన్నారు.. ఏపీలో కూడా మళ్లీ ఎన్డీఏ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఇద్దరూ ఒక్కటే కాబట్టి... తమిళనాడులో జరిగిన స్టాలిన్ సమావేశానికి వెళ్లారని విమర్శించారు.. తమిళనాడులో తండ్రీ కొడుకులే ఉండాలనుకుంటున్నారు కాబట్టి.. ఏదేదో కామెంట్ చేస్తున్నారు అంటూ ఎంపీ డీకే అరుణ మండిపడ్డారు..

## తనిఖీల్లో హాష్ ఆయిల్ పట్టివేత

**హైదరాబాద్,12(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలో రాచకొండ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భారీగా హాష్ అయిల్‌ను పట్టుకున్నారు. హాష్ అయిల్‌ను తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు– భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు. ఇద్దరి వ్యక్తుల దగ్గరి నుంచి హాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా నుంచి హైదరాబాద్‌కు హాష్ అయిల్‌ను వాహనంలో తరలిస్తున్న సమయంలో పట్టుకున్నారు. దీనివిలువ రూ. 80 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

## శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్‌కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు. 12ఏళ్ల బాలుడు సింధు నుండి కన్యాకుమారి వరకు కాషాయ జెండాను ఎగురవేస్తానని ప్రమాణం చేశాడు. నేను చాలా మంది వీరుల జీవిత చరిత్రలను చదివాను, కానీ అజేయమైన సంకల్ప శక్తి, గొప్ప వ్యూహం, ఈ వ్యూహాన్ని విజయవంతం చేయడానికి సమాజంలోని ప్రజలందరినీ ఏకం చేయడం ద్వారా, మరాఠాలు అపజయం లేని సైన్యాన్ని నిర్మించారు. వారు మొఘల్ సామ్రాజ్యాన్ని నాశనం చేశారు. వారి పోరాటం ఫలితంగా దేశం రక్షించబడింది, భాష రక్షించబడింది. స్వాతంత్ర్యం తర్వాత, మనం ప్రపంచంలోనే ఉన్నతంగా నిలుస్తున్నాం' అని అమిత్ షా అన్నారు. నేడు హిందవి స్వరాజ్ కోసం బలమైన సంకల్పం ఏర్పడిందని, భారతదేశం స్వాతంత్ర్యం÷–ర వచ్చి 100 ఏళ్లు పూర్తి చేసుకునే సమయానికి ప్రపంచంలోనే తొలిస్థానలో ఉంటామని ఆయన అన్నారు.

## హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర

- హనమత్ జయంతి సందర్భంగా ర్యాలీ
- గౌలిగూడ నుంచి తాడ్బండ్ వరకు యాత్ర
- ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్
- తాడ్‌బంద్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా



**హైదరాబాద్,12(పీసీడబ్ల్యూ న్యూస్):** గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహ భరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలి గూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కాగా.. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్‌రైజర్స్.. ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే. ఇక పంజాబ్ కింగ్స్ విషయానికొస్తే... గత మ్యాచ్‌లో చైన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలోనే ప్రీతి జింటా తాడ్‌బండ్ హనుమంతుడి ఆలయాన్ని సందర్శించడం, ఆంజనేయుడి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మరింది.

## జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

(మొదటి పేజీ తరువాయి)

'ఒకే దేశం– ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు. గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో బట్టలు చింపుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని వెంకయ్య నాయుడు సూచించారు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం... చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమయం ఆదా, ఖర్చు ఆదా అవుతుందన్నారు.. ఎన్నికల ఖర్చు వేలకోట్లుకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయలేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్‌కి ఇప్పుడున్న పార్టీలు ప్రధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తోందని గుర్తించాలని అన్నారు.

## వనజీవి రామయ్య మృతికి పలువురు సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

వనజీవి రామయ్య మరణం పట్ల భారాస అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పచ్చదనం పరిరక్షణ కోసం వనజీవి చేసిన కృషిని స్మరించారు. ఆయన మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందన్నారు. పర్యావ రణం కోసం ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని వివరించారు. హరితహారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన అందించిన సహకారం గొప్పదన్నారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామయ్య మరణ వార్త తెలిసి తీవ్ర విచారానికి లోనైనట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. పచ్చదనం ప్రాధాన్యత చెప్పిన రామయ్య నేటితరానికి ఆదర్శమని చెప్పారు. ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటు–న్నట్లు చెప్పారు. వనజీవి రామయ్య మరణం బాధాకరమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే సందేశమే ఆయన జీవిత సారాంశమని పేర్కొన్నారు. చెట్ల ఆవశ్యకత చెప్పిన రామయ్యే నిజమైన పర్యావరణ యోధుడని పేర్కొన్నారు. వనజీవి రామయ్య చూపిన మార్గం భావితరాలకు ప్రేరణ అని వివరించారు. పర్యావరణం కోసం జీఇతాంతం తపించిన వ్యక్తి వనజీవి రామయ్య అని ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన మరణం వృక్షరక్షణకు పాటుపడుతున్న వారికి తీరని లోటన్నారు. పెద్దగా చదువుకోకున్నా ప్రకృతిని ఆస్వాదించి, పరిరక్షించేందుకు చూపిన మార్గం అనుసరణీయమని అన్నారు. మనమంతా మొక్కలు నాటుతూ ముందుకు సాగడమే ఆయనకు అందించే నివాళి అని పవన్ కళ్యాణ్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు..?

(మొదటి పేజీ తరువాయి)



ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు. బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు– రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీ–ఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీ–ఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.

## ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

- కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం
- విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,12(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టులో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ పక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు. కేటీ–ఆర్ నోటికొచ్చినట్లు–గా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. టీ–జీఐఐసీకి ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు– కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. టీ–జీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని, తద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా టీ–జీఐఐసీలో పడ్డాయని వివరించారు. ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై కేటీ–ఆర్ చేసిన వ్యాఖ్యలతో.. కంచ గచ్చిబౌలి భూములు.. హెచ్‌సీయూ, అటవీ శాఖవి కాదని తేలిపోయిందని కిరణ్‌కుమార్ అన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

## దేశంలో ఉగ్రదాడులు జరిగే ప్రమాదం

- రాణాను విచారిస్తున్న సమయంలో నిఘా వర్గాల హెచ్చరిక



**న్యూఢిల్లీ,12(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశంలో ఉగ్రదాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరిం చాయి. ఈ మేరకు రైల్వేశాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో దాడులు జరగవచ్చని సూచించాయి. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో హింస చెలరేగింది. రెండు చోట్ల రైల్వే స్టేషన్‌లోకి చొరబడి రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. వక్ఫ్ చట్టం వ్యతిరేకంగా అల్లర్లు సృష్టిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నా.. దీని వెనుక కుట్ర దాగి ఉన్నట్లు–గా గవర్నర్ ఆనంద్ బోస్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఇప్పటికే పోలీసులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. ఉగ్రవాదులు నదీమార్గాల ద్వారా దేశంలోకి చొరబడ వచ్చని నిఘా వర్గాలు తెలిపాయి. ముంబై దాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి ఢిల్లీకి తీసుకొచ్చాక.. నిఘా వర్గాలు హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే జమ్మూకాశ్మీర్‌లోని బోర్డర్‌లో ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా.. ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఈ ఘటనలో ఒక సైనికుడు కూడా అమరుడయ్యాడు. నదీమార్గాల్లో తీవ్రవాదులు చొరబడవచ్చని చెప్పాయి. ముంబయి ఉగ్రదాడి కీలక కుట్రదారు తహవ్వూర్ రాణాను అమెరికా నుంచి భారత్‌కు తీసుకువచ్చి విచారిస్తోన్న తరుణంలో ఈ అలర్ట్ రావడం గమనార్హం. 2008 నవంబర్ 26న 10మంది పాకిస్థానీ ఉగ్రవాదులు సముద్రమార్గం ద్వారా ముంబయికి చేరుకొని.. సీఎస్ఎంటీ, ఒబెరాయ్ ట్రైడెంట్, తాజ్ హోటల్ తదితర ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 29 వరకు మారణహోమం కొనసాగింది. ఈ ఘటనల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా 166 మంది ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు. అప్పటి యాంటీ– టె–ర్రరిజం స్క్వాడ్ (ఏటీ–ఎస్) చీఫ్ హేమంత్ కర్కరే, ఆర్మీ మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్, ముంబయి అదనపు పోలీస్ కమిషనర్ అశోక్ కామ్టే, సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విజయ్ సలాస్కర్‌లు అమరుల య్యారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి.

## రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి: గొంగిడి సునీత



**భువనగిరి,12(పీసీడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాజేపట మండల కేంద్రంలో మాట్లాడుతూ... ఎలకుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గులాబీ శ్రేణులు దండుగా కదిలి వచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సట్టు– తిరుమలేశ్, సెక్రటరీ భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, ఠాగూర్ ప్రమోద్ సింగ్, ఎర్రగోకుల జస్వంత్, గోపగాని యాదగిరి గౌడ్, బెడిదే వీరేశం, కట్కం స్వామి, ఏమ్మా భాస్కర్, గొల్లూరి శ్రీకాంత్, షాగర్ల పరమేశ్, గోపగాని శ్రీనాథ్, గంధమల సురేశ్, అబ్దుల్, ఆబిద్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సన్న బియ్యం పథకం పేటెంట్ రైట్స్ ముమ్మాటికీ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానిదే.!

- పరకాల AMC డైరెక్టర్ దాసరి బిక్షపతి



**పరకాల, ఏప్రిల్ 12(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో సన్న బియ్యం పథకం పేటెంట్ రైట్స్ ముమ్మాటికీ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానిదే.. అని పరకాల ఏఎంసి డైరెక్టర్ దాసరి బిక్షపతి ఒక ప్రకటనలో అన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం (రోఠి,కప్డా,మఖాన్) అంటే కూడు, గుడ్డ,నీడ ప్రతి పేదవాడి అందించాలి అనే ఏకైక నినాదంతో భారత దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఇందులో భాగంగా సోనియా గాంధీ సారథ్యంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రాతినిధ్యంలో దేశ ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టాలనే ఆలోచనతో ప్రభుత్వాలు మారినా శాశ్వతంగా పకడ్బందీగా ఉండేవిధంగా రూపొందించిన చట్టమే "ఆహార భద్రత చట్టం" ఈ చట్టం ప్రకారమే దేశంలో ప్రతి పేదవాడికి బియ్యం పంపిణీ చేస్తున్నారని, కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్న ఉచిత బియ్యం పంపిణీ చేయాల్సిందే ఇది అహార భద్రత చట్టం గొప్పతనమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న నాయకుడుగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో PCC హెూదాలో రైతులకు సన్న వడ్లకు బోనస్ మరియు పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని, ఇచ్చిన హామీని నెరవేర్చుట లో బాగంగా "ఒక్క దెబ్బకు రెండు పిట్టలు" అనే సామెతకు సరిపడే విధంగా మొదట తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించే దొడ్డు రకం వరి పంటను, సన్న రకం వడ్లు పండించేలా ప్రోత్సాహం అంటే క్వింటాల్ సన్న వడ్లకు 500/- రూపాయల బోనస్ ఇచ్చి మొత్తం ధాన్యాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో కొనుగోలు చేసి నిల్వ చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర మిల్లర్లతో ఒప్పందం ప్రకారం సన్నబియ్యాన్ని సివిల్ సప్లై కి అందజేయడం జరిగింది.కేంద్రం నుంచి పంపిణీ చేసే దొడ్డు బియ్యానికి బదులు రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని ఉద్దేశంతో సహాచర మంత్రి వర్గంలో చర్చించిన CM రేవంత్ రెడ్డి పేదల కోసం ఎంత డబ్బు ఖర్చు చేసిన పర్వాలేదని, రాష్ట్రంలో ని పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభించారు. తెలంగాణ ప్రజలనుంచి అర్షధ్వానాలు మొదలవ్వగానే ఓర్వలేని BJP నాయకులు సంకలు గుద్దుకుంటూ ఉచిత బియ్యం పథకం కేంద్ర ప్రభుత్వానిది అంటూ BJP నాయకులు ఉద్దెర మాటలు, అబద్దాలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు..కానీ కేంద్ర ప్రభుత్వం వాట దొడ్డు రకం బియ్యం పథకానికి మాత్రమే అంతెందుకు కేంద్ర ప్రభుత్వం మనకు దాన ధర్మం క్రింది దొడ్డు బియ్యం ఇవ్వడం లేదని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్ నుంచి మనకు పంపిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం నుంచి ట్యాక్స్ రూపంలో 300/- కేంద్రానికి పంపిస్తే. BJP కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ స్వయంగా తెలంగాణ రాష్ట్రానికి 100/- రూపాయలు మాత్రమే గ్రాంటుగా పంపిస్తున్నారని, ఇందులోనే దొడ్డు బియ్యం పథకం ఉందని, ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 100/- ట్యాక్స్ రూపంలో కేంద్రానికి పంపిస్తే.. BJP కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ స్వయంగా ?300/-రూపాయలు UPకి గ్రాంట్ గా పంపిస్తున్నారన్నారు. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం 100/- ట్యాక్స్ రూపంలో కేంద్రానికి పంపిస్తే... BJP కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ స్వయంగా బీహార్ రాష్ట్రానికి 600/- రూపాయలు గ్రాంట్ గా ఇస్తున్నారని, ఇది ముమ్మాటికీ తెలంగాణ ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు? పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకం కేంద్రానిదే అనుకో భారత దేశం మొత్తం ఇవ్వాలి కదా..?కనీసం పక్క రాష్ట్రం బిజెపి ప్రభుత్వమే ఉంది అక్కడైనా ఇవ్వాలి కదా...?వీల్ల మొఖానికి పేదల కోసం ఏనాడైనా ఆలోచించారా...?గడిచిన11 సంవత్సరాల BJP నరేంద్ర మోడీ పాలనలో పేదోడి కోసం ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా కార్పొరేట్ సంస్థలు బడా పారిశ్రామిక వేత్తల కోసం అనేక రాయి తీలు ఇవ్వడం తప్ప, పేదవాడి కోసం, పేదవాడి రక్షణ కవచంగా ఒక్క చట్టమైన తీసుకరాగలిగారా అని ప్రశ్నించారు? దేశ భక్తి కలిగిన ప్రతి ఒక్కరూ ఆర్ఎస్ఎస్, బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఉండాలని ప్రజలకు దాసరి బిక్షపతి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఘనపూర్ మండలానికి గోదావరి జలాలు

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- రైతు సంక్షేమం, పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట




**హనుమకొండ, ఏప్రిల్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** లింగాల ఘనపూర్ మండలానికి అశ్వరావుల్లి కుడి కాలువ ద్వారా మొట్ట మొదటిసారి గోదావరి జలాలు తీసుకురాగలిగామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లింగాల ఘనపూర్ మండలం సిరిపురం గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమనికి, వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యానికి మద్దతు ధర అందించడంతో పాటు సన్నాలకు 500బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. సన్నాలకు 2320 రూపాయలు, దొడ్డు రకానికి 2300రూపాయల మద్దతు ధర అందిస్తున్నట్లు వెల్లడించారు. బయట మార్కెట్ లో తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకొని రైతులు నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ, రైతు భరోసా, సన్నాలకు 500బోనస్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని తెలిపారు. సిరిపురం గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉన్న విషయం నా దృష్టికి వచ్చిందని వారం రోజులలో త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా లింగాల ఘనపూర్ మండలంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని అన్నారు. జనగామ నుండి జీడికల్ రోడ్డు జూన్ లోగ పూర్తి చెస్తానని హామీ ఇచ్చారు.వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా పులి సత్యనారాయణ, కొత్త రవి



**హనుమకొండ, ఏప్రిల్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా న్యాయవాది పులి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కొత్త రవి లు ఎన్నికయ్యారు. శుక్రవారం హెూరా హెూరీగా జరిగిన బార్ ఎన్నికల్లో పులి సత్యనారాయణకు 336 ఓట్లు రాగా మొలుగూరి రంజిత్ కు 310 ఓట్లు రాగా 26 ఓట్ల మెజారిటీతో పులి సత్యనారాయణ అధ్యక్షులుగా గెలిచారు. ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన కొత్త రవి సమీప అభ్యర్థి ఊరుగొండ నరేందర్ పై 109 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా చిర్ర రమేష్ 245 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, మహిళా జాయింట్ సెక్రటరీగా నాగేంద్ర, జాయింట్ సెక్రటరీగా అంబేద్కర్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా సి మల్లేశ్, లైబ్రరీ సెక్రటరీ గా వెంకటేష్, కోశాధికారిగా చింత సాంబశివరావు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నాలుగు అభ్యర్థిత్వాలకు ఆరుగురు పోటీ పడగా శివకుమార్ యాదవ్, కమలాకర్, సునీల్, చింత నిఖిల్ లు ఎన్నికయ్యారు. 30 సంవత్సరాల కార్యనిర్వాహక సభ్యులుగా కామేశ్వరపు రాజేశ్వర్ రావు, 20 సంవత్సరాల కార్యనిర్వాహక సభ్యులుగా కె ఆశీర్వాదం, 10 సంవత్సరాల మహిళా కార్యనిర్వాహక సభ్యులుగా ఇందిరా వేదవతి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముఖ్య ఎన్నికల నిర్వహణ అధికారి కొండబత్తుల రమేష్ బాబు, రవీందర్ రావు, రాజారామ్ రెడ్డి, ఎన్నికల ఫలితాలను ప్రకటించి పాత కమిటీ నుండి కొత్త కమిటీకి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు పులి సత్యనారాయణ మాట్లాడుతూ తమ ఎన్నిక కోసం కృషి చేసిన న్యాయవాదు లందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తానని అన్నారు.

## సంపన్నులు తినే సన్న బియ్యం, ప్రతి పేద కుటుంబానికి అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం





**హనుమకొండ, ఏప్రిల్ 12 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజా ప్రభుత్వ పాలనలో.. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ.. ముందుకు వెళ్తున్నారని, ఆ క్రమంలోనే.. ప్రతి పేద కుటుంబం సంపన్నులతో సమానంగా భోజనం చేయాలన్నదే.. ప్రభుత్వ లక్ష్యంగా సన్న బియ్యం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు అన్నారు. శనివారంవర్ధన్నపేట మండల పరిధి లోని దమ్మన్నపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ముగించుకొని గ్రామంలోని సన్న బియ్యం లబ్ధిదారు మెరుగు రాధిక -రమేష్ ల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన సన్నబియ్యంతో వండిన భోజనాన్ని కుటుంబ సభ్యులు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ స్థానిక నాయకులతో కలిసివర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సహపంక్తి భోజనం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సన్నబియంతో మంచి భోజనం పెట్టిన ఆడబిడ్డ మెరుగు రాధిక -రమేష్ లకు బట్టలు పెట్టి గౌరవించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న ధనిక, పేద అనే తేడాలేకుండా అందరికీ కంచాల్లో ఇక సన్న బియ్యమే ఉండేలా.. ఇందిరమ్మ రాజ్యంలో సన్న బియ్యం పంపిణీ పథకంతో సామాజిక విప్లవానికి నాంది పలికిన సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వరంగల్, హనుమకొండ జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏపి కుమార్, జిల్లా అధికారులు,, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పరిశీలనలో బిఆర్ఎస్ సభ అనుమతి



**హనుమకొండ, ఏప్రిల్ 12(పీసీడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సంబంధించి నెల 27వ తేదిన ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న సభ నిర్వహణకు అనుమతి కోరుతూ సభా నిర్వహకులు గత నెల మార్చ్28 తేదిన వరంగల్ కమిషనరేట్ పోలీసులకు దరఖాస్తు చేసుకున్నారు. అదే రోజు భద్రత ఏర్పాట్లతో పాటు, ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు, సభకు ఎంతమంది హజరవుతారు, ఏఏ ప్రాంతాలను నుండి తరలి వస్తారు, ఎన్ని వాహనాలు వస్తాయి, వాహన పార్కింగ్ స్థలాల ఏర్పాట్లు, సభ జరిగే ప్రాంతం విస్తీర్ణంకు సంబంధించిన వివరాలను సమర్పించాల్సిందిగా నిర్ధిష్టమైన ఫార్మాట్‌ను పోలీస్ అధికారులు బిఆర్ఎస్ నాయకులకు అందజేయడం జరిగింది. కాని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వరంగల్ పోలీస్ శాఖ అడిగిన సమచారాన్ని ఇవ్వకుండా, వరంగల్ సభకు అనుమతి ఇవాల్సిందిగా కోరుతూ బిఆర్ఎస్ నాయకత్వం ఈ నెల 9వ తేదిన హైకోర్టులో దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అ తర్వాత వరంగల్ పోలీస్ శాఖ కోరిన సమాచారాన్ని బిఆర్ఎస్ నాయకులు ఈ నెల 10వ తేది అర్ధరాత్రి 12 గంటలకు ( తెల్లవారితే 11వ తారీకు) వరంగల్ కమిషనరేట్ పోలీసులకు అందజేయడం జరిగింది. కావున బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ అనుమతి కొరకు చేసుకున్న దరఖాస్తు ప్రస్తుతం పరిశీలనలో వుంది.




## వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా వలస సుధీర్, రమాకాంత్

**హనుమకొండ,12 (పీసీడబ్ల్యూ న్యూస్):**

వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా న్యాయవాది వలస సుధీర్, ప్రధాన కార్యదర్శిగా డి.రమాకాంత్ లు ఎన్నికయ్యారు. శుక్రవారం హెూరా హెూరీగా జరిగిన బార్ ఎన్నికల్లో వలస సుధీర్ సమీప అభ్యర్థి ఆనంద్ మోహన్ పై 48 ఓట్ల భారీ మెజార్టీతో అధ్యక్షు నిగా గెలిచారు. ప్రధాన కార్యదర్శిగా రమాకాంత్ సమీప అభ్యర్థి నాగేంద్ర చారిపై 75 ఓట్ల మెజారిటీతో గెలిచారు. జాయింట్ సెక్రటరీగా ఎ శ్రీధర్ సమీప అభ్యర్థి కమలాకర్ పై 86 ఓట్ల మెజారిటీతో, మహిళా జాయింట్ సెక్రటరీ గా శశిరేఖ సమీప అభ్యర్థి గోపికరాణి పై 96 మెజారిటీతో గెలిచారు. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా శివప్రసాద్, కోశాధికారిగా సిరిపురం అరు ణ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నాలుగు అభ్యర్థి త్వాలకు ఆరుగురు పోటీ పడగా జె రవి, మర్రి రాజు, జె రవి, ఎం మహేందర్, ఎం మేఘనాథ్ లు ఎన్నికయ్యారు. ఉపాధ్య క్షులుగా జైపాల్, లైబ్రరీ కార్యదర్శిగా కిషోర్ కుమార్, సీనియర్ కార్యనిర్వాహక సభ్యునిగా సిరబోయిన శ్రీనివాస్, సురేష్, మహిళా కార్యనిర్వాహక సభ్యులుగా నిర్మలా జ్యోతి, అరుణ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ఎన్నికల ఫలితాలను ముఖ్య ఎన్నికల అధికారి సీనియర్ న్యాయవాది చిదంబర్ నాథ్, తాబేటి శ్రీధర్ లు ప్రకటించారు.

## వక్ఫ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ సిపిఐ నిరసన..




**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ కరీంనగర్ కమాన్ చౌరస్తా వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, వక్ఫ్ బోర్డ్ సవరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాలనలో సమానత్వం పాటించకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాలిస్తుందని అన్నారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.

## బత్తుల సిద్దేశ్వర్ నిరాహార దీక్షను వెంటనే విరమింపచేయాలి

### - బీసీ హక్కుల సాధనసమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు



**హనుమకొండ, ఏప్రిల్ 12 (పీసీడబ్ల్యూ న్యూస్):**బత్తుల సిద్దేశ్వర్ ప్రాణహాని కలగకముందే నిరాహార దీక్షను వెంటనే విరివింపజేయాలని బీసీహక్కులసాధనసమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు. దేశ జనగణనలో కులగణన చేయాలని, చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు మొదలైనడిమాండ్స్ సాధన కోసం బీసీ హిందూ మహాసభ జాతీయ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్ 12 రోజులుగా ఢిల్లీలో తెలంగాణ భవన్ ఆవరణలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించక పోవడం సిగ్గుచేటని బీసీ హక్కులసాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు నిశితంగా విమర్శించారు. శనివారం నిరాహార దీక్షలో ఉన్న సిద్దేశ్వర్ తో ఫోన్లో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని సంఘీభావం తెలియజేశారు. నిరాహార దీక్షలో ఉన్న ఆయన చాలా నీరసంగా ఉన్నాడని ఆరోగ్య పరిస్థితి క్షీణించక ముందే కేంద్ర ప్రభుత్వం డిమాండ్స్ పై చర్చలు జరిపి నిరాహార దీక్షను విరమింప చేయాలని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో సగానికి పైగాఉన్న బీసీలు పాలకుల విధానాల వలన ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాలలో తీరని అన్యాయానికి గురైనారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ జన గణనలో కులగణన జరపాలనిచట్టసభలలో50% రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని ,జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి అభివృద్ధికి సంక్షేమానికి చర్యలు చేపట్టాలని, తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన స్థానిక సంస్థల్లో మరియు విద్యా ఉద్యోగాలలో బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులు అమలుపరిచేందుకు తొమ్మిదవ షెడ్యూల్డ్ లో చేర్చేందుకు చర్యలుచేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సిద్దేశ్వర్ కు ప్రాణాపాయం జరిగితే అందుకు కేంద్రప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని వెంకట్రాములు హెచ్చరించారు.

# ఘనంగా హనుమత్ విజయోత్సవ వేడుకలు




**హనుమకొండ, ఏప్రిల్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట పట్టణ విష్ణుపురి లో కొలువై ఉన్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు హనుమత్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని, శనివారం దేవాలయంలో కొలువుదీరి ఉన్న శ్రీ క్షేత్రపాలక యోగ ఆంజనేయ స్వామి వారికి విశేష పూజ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి పాల అభిషేకము పంచామృత పంచవర్ణ సహస్ర ధార శ్రీ సూక్త అభిషేకం మన్య సూక్తంతో అభిషేకం చేయడం జరిగింది అభిషేకం అనంతరం స్వామివారికి వడమాల పూజలు మరియు ఆకు పూజ హనుమాన్ చాలీసా పారాయణం సుందరకాండ పారాయణం సామూహికంగా నిర్వహించడం జరిగింది బ్రహ్మశ్రీ కందికోట శ్రీనివాస్ శర్మ వారి మంత్రోచ్ఛారణ దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ నేత్వర్యంలో ఈ పూజలు జరిగాయి ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గంటా సీనమ్మ బైరగోని విజయ కోటి వెంకటేశ్వర స్వామి దేవాలయం ఇంచార్జ్ హరిపురం సునంద ఉమారాణి అరుణా దేవి మంజుల అయితా ఉమాదేవి కల్పన రాంప్రకాష్ తిరునగరి సత్య ప్రకాష్ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం ఇంచార్జ్ తుమ్మ శ్రీనివాస్ వెంకట సాయి తేజ తదితరులు పాల్గొన్నారు. భక్తులందరికీ స్వామి వారి తీర్థ ప్రసాద వితరణ వడపప్పు పానకం వితరణ మరియు అన్న పూర్ణ భవన్లో భక్తులందరికీ విశేష అన్నదానాన్ని నిర్వహించారు దేవాలయ అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి హరికృష్ణ స్వామి మనోజ్ త్రిపాటి తదితరులు భక్తులకి ఆశీర్వచనం చేశారు.

## హనుమన్ జయంతి శుభాకాంంక్షలు: బిజెపి నాయకులు శివకేశవ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 12,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని సిఆర్పిఎఫ్ అరుంధతి నగర్ లో హనుమాన్ మందిరంలో కాలనీవాసులు సమిష్టిగా హనుమన్ జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు సందర్భంగ ఈ ప్రాంతం అంత జై శ్రీరామ్ జైజై శ్రీరామ్ అనే నినాదం తో మామరోగింది అని బి జె పి నాయకులు శివకేశవ్ పిసిడబ్ల్యూ న్యూస్ కు ఫోన్ ద్వారా తెలిపారు.

## హనుమాన్ దీక్ష పరులకు అల్పాహారం పంపిణీ



**రామడుగు,ఏప్రిల్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని విఠలేశ్వర దేవాలయంలో హనుమాన్ దీక్ష పరులకు కాంగ్రెస్ పార్టీమైనార్టీ సెల్ మొహమ్మద్ ఆసిఫ్ ఆధర్వంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు అబ్దుల్ మజీద్ రజాక్ పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

**రామడుగు,ఏప్రిల్ 12 (పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మహోత్సవం చాలా విశిష్టమైనదని వారు కాలజ్ఞానిగా ప్రఖ్యాతిగాంచిన గొప్ప మునియని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.రామడుగు మండలం గోపాలరావుపేటలో నిర్వహించినటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవ శుభాకాంక్షలు ప్రజలకు తెలియపరచి స్వామివారి విషయాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని జాగృత్తమై సమాజ అభివృద్ధికి చేయూతనివ్వాలని తెలిపారు.



# పేదవారి కడుపు నింపేలా ప్రజా ప్రభుత్వ పాలన

- రేషన్ కార్డు లబ్ధిదారుని ఇంటికి స్వయంగా వెళ్లి సహపంక్తి భోజనం చేసిన మంత్రి కొండా సురేఖ
- మంత్రి రాకతో సంతోషాన్ని వ్యక్తం చేసిన దేశాయిపేట కాలనీవాసులు



**హనుమకొండ, ఏప్రిల్ 12(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఊహించని స్పందన కనబడుతుందని అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం రోజున వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 12వ డివిజన్ దేశాయిపేట లోని రేషన్ కార్డ్ లబ్ధిదారుడు పూర్ణచందర్ ఇంటికి భోజనానికి ఆహ్వానించగా వారి ఇంటికి మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ సత్య శారద, జి డబ్ల్యు కమిషనర్ అశ్వినీతానాజీ వాకాడే పాల్గొన్నారు. కాగా, మంత్రి కొండా సురేఖ రాకతో వారి కుటుంబం సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమ ఇంటికి ఏ రాజకీయ నాయకుడు ఇప్పటివరకు రాలేదని మంత్రి కొండా సురేఖ రావడంతో నిజమైన పండగ వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబంతో సహపంక్తి భోజనం చేశారు. రేషన్ కార్డులో వచ్చిన సన్నబియాన్ని లబ్ధిదారులు వంట చేసి వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల కష్టాలు తీర్చే పార్టీ అని ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యంతో భోజనం చేయడం సంతోషాన్ని కలిగించిందని ధనిక వర్గాలు తినే సన్న బియ్యం నిరుపేద గడపల్లో కూడా వండడం గొప్ప విషయమని మంత్రి కొండా సురేఖ అన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే లబ్ధిదారులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని ఇప్పుడు రేషన్ షాప్ లో సన్న బియ్యం కోసం పోటీ పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో వెలిగిపోతుందని తెలిపారు. ప్రజలను ఆదుకుంటూ సన్న బియ్యం, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం ,500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నెలకు రూ.2,500 ఆదా జరుగుతుందని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ చైర్మెన్ తిప్పారపు సంపత్..




**జమ్మికుంట,ఏప్రిల్12(పీసీడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి చెందిన సముద్రాల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ చైర్మెన్ తిప్పారపు సంపత్ శనివారం రోజున పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి వారి కుటుంబానికి తను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పుల్లూరి స్వప్న సదానందం యువజన కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు చల్లూరి రాహుల్ వెంకటేశ్వర పల్లి మాజీ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాసాడి కిషన్ రావు నాగారం వావిలాల కాంగ్రెస్ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర కుమార్ వానరాశి జాన్ నాగారం ఉపసర్పంచి ప్రదీప్ యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సందాని తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు వనజీవి రామయ్య మృతికి ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ తీవ్ర సంతాపం



**ఖమ్మం ఏప్రిల్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**

కోటి మొక్కలు నాటిన స్ఫూర్తిప్రదాత, యావత్తు దేశం గర్వించే మహోన్నత వృక్షం, భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు వనజీవి రామయ్య మృతి పట్ల ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ టియుడబ్ల్యూ జె(టిజేఎఫ్) అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డిలు ఒక ప్రకటనలో తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి కి చెందిన దరిపల్లి రామయ్య (80) తన ఇంటి పేరునే వనజీవి రామయ్య గా సమాజానికి పరిచయం లేని వ్యక్తిగా పేరు సంపాదించుకున్న ఆదర్శ ప్రాయుడని, సకల జీవరా సులకు ప్రాణవాయువుగా దేశం యావత్తు గర్వించేలా కోట్లాది మొక్కలను నాటి పద్మశ్రీ అవార్డుకే వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి వనజీవి రామయ్య అని కొనియాడారు.ఆయన ఆశయం భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని కొనియాడారు.వనజీవి రామయ్య మృతి దేశానికి తీరనిలోటని, ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేస్తుంది




**హనుమకొండ, ఏప్రిల్ 12(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో.. రైతును రాజులు చేయడమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామం నందు పౌర్ణమి గ్రామైక్యా సంఘం (IKP) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా పాల్గొని డిఆర్డివో కౌసల్య తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు,రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ గారు తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు, ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ,నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని, దేశానికే అన్నం పెట్టే ధాన్యగారంగా తెలంగాణ మారుతుందని తెలిపారు, ఈ సన్న బియ్యం తో పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలని గొప్ప సంకల్పంతో రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్ధిదారునికి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్న గొప్ప ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. ప్రతి దానం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దు అని సూచించారు, రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు, వాతావరణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ నరుకుడు వెంకటయ్య, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏపీ కుమార్ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు ఎంపీడీవో, ఎంఆర్ఓ వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుదాం...

- కార్పొరేటర్ రంగానికి ప్రభుత్వ సంస్థలు అప్పగించడానికి అడ్డుకుందాం..
- కెజి.రామచందర్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు.
- కె.రమ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.
- సీపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా.




**రామగుండం,ఏప్రిల్12(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక అంతర్గాం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగిందిఈ సభకి ముఖ్య అతిథులుగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్, కె. రమక్క మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మోడీ సర్కార్. దేశభక్తి పేరుతోటి కులము మతం పేరుతోటి ప్రజల విభజిస్తూ పాలిస్తున్నారు ఈ విధానం దేశ అభివృద్ధికి తీవ్ర ప్రమాదం ఆర్థిక పరిస్థితి క్షీణించిపోతున్న దేశం వెలిగిపోతుందని మోడీ ఉదరగొడుతున్నారు దేశంలో నిరుద్యోగ పెరిగిపోతూ తాండవిస్తుంది కార్మికులకు కనీస హక్కులు లేకుండా లేబర్ కార్డు తీసుకొచ్చింది నల్ల చట్టాలను రద్దు చేస్తానని రైతులకు చెప్పి దొడ్డిసాట్టుగా రైతులకు నష్టం చేసే విధంగా చట్టాలు రూపొందిస్తున్నారు మద్దతు ధర లేక రైతులు ఆర్థికంగా దినదినము తీవ్ర గా నష్టపోతున్నారు ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ శక్తులకు అప్పనంగా మోడీ అమ్ముతున్నారు సహజ వనరులను దోచుకోవడానికి అడవుల్లో ఉన్న ప్రజలను ఎన్కౌంటర్ పేరుతోటి అమీషా సంపుతున్నాడు ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే పాలకులు మనుషులను చంపడం ఏ విధంగా న్యాయమని అన్నారు రాజ్యాంగాన్ని అమలు చేయకుండా మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నారు దేశ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచకుండా కులము మత మత్తులో ప్రజలను ఉంచుతూ ఓట్ల రాజకీయాలు చేస్తున్నారు తేనె భూషణ కత్తుల లాంటి బిజెపి సర్కార్ మాటలు ప్రజలు గమనించి తమ హక్కుల కోసం పోరాటం చేయకపోతే భవిష్యత్తులో కట్టు బానిసలుగా ఓట్లు వేసే మనుషులుగా తయారు చేస్తారని వారన్నారు ప్రగతి శక్తులు ఐక్యతతో మతతత్వ రాజకీయాలను ఓడించాలని ప్రజలను పిలిపించారు, ఈ సభలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి ఆడేపు శంకర్ గుమ్మడి వెంకన్న గొల్లపల్లి చంద్రన్న మార్త రామన్న పెండ్యాల రమేష్ కోడిపుంజుల లక్ష్మి కట్ట తేజేశ్వర్ PDSU జిల్లా అధ్యక్షుడు కుమార్ తిగుట్ల రాములు మార్త రాధ కొట్టే స్వరూప కొట్టే తిరుపతి పెండ్యాల ఓదెలు బొడ్డుపల్లి రామస్వామి రాయ మల్లు శ్రీను లతో పాటు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# మహిళా సాధికారతే సర్కార్ లక్ష్యం...

**● మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు**

**● ఈ- ఆటో డ్రైవింగ్ శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**







**మానకొండూర్,ఏప్రిల్12(పీసీడబ్ల్యూ న్యూస్):** మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మోవో సొసైటీ సహకారంతో ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అందులో భాగంగానే మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడానికి ప్రభుత్వం ఇప్పటికే స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఆ క్రమంలోనే మహిళలకు ఎలక్ట్రికల్ ఆటోలు నడపడంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం మొదలు పెట్టిన మహిళలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాల ద్వారానే మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు మేలు చేకూరిందని, ప్రయాణాలకు అయ్యే ఖర్చు ఇప్పుడు వారి కుటుంబాలకు మిగులుగా మారిందన్నారు.ఎలక్ట్రికల్ ఆటోలు నడపటంలో మహిళలకు శిక్షణ ఇవ్వడమే కాకుండా ఆటోల కొనుగోలు కోసం వారికి పెట్టుబడి సాయమందిస్తామన్నారు. మహిళలు టీవీ సీరియళ్లకు పరిమితం కాకుండా ప్రభుత్వపరంగా కల్పించే అవకాశాలతో ఉపాధి పొందాలన్నారు. ఈ-ఆటోల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చుని,ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందగలుగుతారని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన ప్రమాణాలకు, ఖర్చులకు అనుగుణంగా సంపాదించడం తప్పనిసరి అయిన పరిస్థితుల్లో మహిళలు కూడా సంపాదిస్తే వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయన్నారు. రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభారాణి మాట్లాడుతూ మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇంతకు ముందు మహిళలకు బ్యూటీషియన్, టైలరింగ్ వంటి వాటిల్లో మాత్రమే శిక్షణ ఇవ్వగా ఇప్పుడు డ్రైవింగ్ లోను శిక్షణ ప్రారంభించామన్నారు. మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ ద్వారా ఇప్పటికే హైదరాబాదులో చాలామంది ఉపాధి పొందుతున్నారని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో మొబైల్, టీవీ, మోటార్ రంగంలోనూ మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని శోభారాణి వివరించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకుల మంజూరు వంటివి ఇందులో భాగమని అన్నారు. మహిళ ఆటో డ్రైవర్లు నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరుస్తారని తెలిపారు. ప్రజా రవాణాను మహిళలే ఎక్కువగా ఉపయోగిస్తారని, ఆ రవాణా సాధనాలను నడిపించేవారు కూడా మహిళలే అయి ఉండాలని అన్నారు. కరీంనగర్ లో ప్రవేశపెట్టిన ఈ డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకొని దేశంలోని మహిళలకు కరీంనగర్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం మహిళా ప్రాంగణంలో వివిధ శిక్షణలు పొందిన పలువురు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మోవో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జై భారతి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మేనేజర్ సుధా రాణి, సీఐ శ్రీలత,జిఎం సుభద్ర,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదం గొప్ప నినాదం

**● ఏప్రిల్ 14వ తేదీన ఒకే రోజున నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి**

**● ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో కలిసి వచ్చి విజయవంతం చేయాలి**





**హనుమకొండ, ఏప్రిల్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాపును గౌరవించుకోవాలి, అంబేద్కర్ ను గౌరవించుకోవాలి, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ లకావత్ ధన్వంతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14వ తేదీ ఉదయం 9గంటలకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల విధులలో జాతీయ జెండా, మహాత్మా గాంధీ చిత్ర పటం, అంబేద్కర్ చిత్ర పటంతో కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని పాదయాత్ర చేయాలని సూచించారు. గ్రామంలోని ప్రధాన కూడలిలో అంబేద్కర్, బాపు చిత్ర పటాలకు నివాళులు అర్పించాలని తెలిపారు. అనంతరం గ్రామాల నుండి మండల కేంద్రాలకు చేరుకొని సుమారు 1000మందితో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సంబందించిన జెండాలు, కరపత్రాలు, బాపు, అంబేద్కర్ చిత్ర పటాలు ఇతర సామాగ్రిలను నేటి మధ్యాహ్నం కల్లా గ్రామాలకు చేరుకోవాలని ఈ బాధ్యత మండల పార్టీ అధ్యక్షులదేనని స్పష్టం చేశారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదం గొప్ప నినాదామని అన్నారు. దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకువచ్చిన బాపు ను మర్చిపోతున్నారని, దేశంలో ప్రస్తుతం గాడ్సేల పాలన సాగుతోందని ఇది దేశానికి చాలా ప్రమాదామని తెలిపారు. బాపు గురించి, ఆయన ఔన్నత్యం గురించి భావితరాలకు తెలపాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. అలాగే దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి మన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని ఆయనను అన్ని దేశాలు ప్రపంచ మేధావిగా అభివర్ణిస్తుంటే బీజేపీ వాళ్ళు దాన్ని అంగీకరించడం లేదని ఆరోపించారు. ఎందుకంటే వాళ్లకు కులం అడ్డువస్తుందని అందుకే వాళ్ళు జిర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందించిన హక్కులు, రిజర్వేషన్లు కల్పించకపోతే దేశం ఏనాడో చీలిపోయేదని తెలిపారు. రాజ్యాంగం పైన దాడి జరుగుతోందని, రాజ్యాంగంలో మార్పులు చేయాలని, రాజ్యాంగాన్ని మొత్తమే మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది చాలా ప్రమాదమని రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతీ ఒక కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో కలసి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ స్థాయి పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌పై ప్రజలకు నమ్మకం పోయింది!

**● బీఆర్ఎస్ రజతోత్సవ సభను అడ్డుకోవాల్సిన అవసరం మాకు లేదు**

**● బీఆర్ఎస్ కమిషన్‌ల కోసం టీం వర్క్ చేస్తే, కాంగ్రెస్ అభివృద్ధి కోసం టీం వర్క్ చేస్తుంది**

**● కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే వరంగల్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకు వెళ్తుంది: ఎంపీ డా.కడియం కావ్య**



**హనుమకొండ, ఏప్రిల్ 12(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పై ప్రజలకు పూర్తి నమ్మకం పోయిందని, ఏం చేయాలో తోచక తమపై ఆరోపణలు చేస్తుందని, వారి రజతోత్సవ సభను అడ్డుకోవాల్సిన అవసరం తమకు లేదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. సభకు జనం వచ్చే పరిస్థితి లేకనే ఆ నిందను కాంగ్రెస్ పార్టీపై వేయాలని బీఆర్ ఎస్ నాయకులు చూస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ రాజతోత్సవాలు ఎందుకు చేస్తున్నారో ప్రజలు కు చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. బీ ఆర్ ఎస్ అబద్ధాలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. బీఆర్ఎస్ కమిషన్ ల కోసం టీం వర్క్ చేస్తే, కాంగ్రెస్ అభివృద్ధి కోసం టీం వర్క్ చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభావం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ఇంకా ప్రజలను మోసం చేయాలని చూడడం వారి మూర?త్వమే అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ ను రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేస్తున్నారని స్పష్టం చేసారు. జిల్లా అభివృద్ధికి 6వేల కోట్లు మంజూరు ఇచ్చారని తెలియజేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే వరంగల్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని అందులో భాగంగా మహిళా శక్తి క్యాంటీన్లను, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ వంటి సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనికి దక్కుతుందన్నారు. వరంగల్ ను మెడికల్, ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ హబ్ తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. వరంగల్ లో గత రెండు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. వరంగల్ దశాబ్దాల కలను సాకారం చేస్తూ కోచ్ ఫ్యాక్టరీ, ఎయిర్పోర్ట్, టెక్స్టైల్ పార్క్, ఓఆర్ఆర్, కూడా మాస్టర్ ప్లాన్ వంటి అనేక కార్యక్రమాలను దశలవారీగా పూర్తి చేస్తూ వస్తున్నామని తెలియజేసారు. బీఆర్ఎస్ పాలనలో అక్రమంగా సంపాదించిన ఆస్తులను ఇప్పుడు సోషల్ మీడియా మీద ఖర్చుపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై విష ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని వాటిని రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## గురుకులాల్లో ఐదో తరగతిలో సీటు సాధించిన విద్యార్థులు 20 లోపు అడ్మిషన్ అవ్వండి...

**- టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)..**

**కరీంనగర్ జిల్లా,ఏప్రిల్12(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జనరల్ ఉమ్మడి గురుకులాల నాలుగో తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించి వాటి ఫలితాల ఇటీవల ఆన్ లైన్ ద్వారా విడుదల చేయడం జరిగింది.అట్టి పరీక్షలు సీటు సాధించిన విద్యార్థులు ఈనెల 20 వరకు గడువు ఉన్నందున సీటు సాధించిన విద్యార్థిని విద్యార్థులు సకాలంలో కేటాయించిన గురుకులాల్లో అడ్మిషన్ పొందాలని టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) కోరారుసీటు సాధించిన విద్యార్థినీ విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నాలుగో తరగతి వరకు చదివిన పాఠశాల నుండి ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (టి సి) ,ఆధార్ కార్డు తదితర ఒరిజినల్ సర్టిఫికెట్స్ అన్ని తీసుకువెళ్లి అడ్మిషన్ పొందాలని పిలుపునిచ్చారు. ఆయా గురుకులాలలో సీటు పొందిన విద్యార్థుల విద్యార్థులు సకాలంలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కాని ఎడల సీటును రద్దు చేయబడుతుందని అట్టి సువర్ణ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలని తెలియజేశారు.అడ్మిషన్ పొందిన విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం విశాలమైన వసతులు, నాణ్యమైన విద్య , మెరుగైన ఉచిత వైద్య, రెండు స్కూలు యూనిఫామ్ లు, ఒక పిఈటి డ్రెస్, నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ కాస్మటిక్ చార్జెస్ ఇస్తూ ఒక్కొక్క విద్యార్థినీ విద్యార్థిపై సంవత్సరానికి సుమారు ఒక లక్ష యాభై వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలియజేశారు.

## రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్



**రామడుగు,ఏప్రిల్ 12 (పీసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ జిల్లాలోనే మొదటి వడ్ల కొనుగోలు కేంద్రంను కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ప్రారంభించిన చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యంఅనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, ఎటువంటి కట్టింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు అన్నారు.రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు దేశంలోని రైతులందరికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేశామని, మళ్ళీ ఇప్పుడు తెలంగాణ ప్రజా ప్రభుత్వం 2 లక్షల రూపాయల వరకు ఋణాలు ఉన్న రైతులకు 22 వేల కోట్లతో మాఫీ చేశామన్నారు. కేసీఆర్ అధికారంలో వున్నపుడు వరి వేస్తే ఉరి అన్నాడు కానీ మన ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తూ రైతులకు ప్రోత్సాహకం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. గతంలో నియోజకవర్గంలోని రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఒక్క గుంట కూడా ఎండకుండా సాగునీరు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్ రావు Amc చైర్మన్ తిరుమల తిరుపతి వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## తుడుం దెబ్బ మహాసభల్లో పాల్గొన్న కంతి మోహన్ రెడ్డి

**● ఆదివాసుల హక్కులు కాపాడలి: కంతి మోహన్ రెడ్డి**

**కోరుట్ల ఏప్రిల్ 12 (పీసిడబ్ల్యూ న్యూస్):** తర తరాలుగా ఆర్థికంగా,సామా జికంగా వెనకబడ్డ ఆదివాసుల్ని,వారి భవితరాల్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందని టి జెయాస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు.కుమరం భీ మ్ ఆసిఫాబాద్ జిల్లా కెరి మేరి మండ లం జోడెన్ ఘాట్ లో శనివారం మొద లైన తుడుందెబ్బ మూడు రోజుల రాష్ట్ర మహా సభ ల్లో ఆయన పాల్గొన్నారు.

# ప్రజా విశ్వాసం,పార్టీ సిద్ధాంతంతోనే బిజెపి దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించింది..

● దేశ హితం కోసం పుట్టిన ఏకైక పార్టీ బిజెపి... ● దేశాన్ని దోచుకున్న బ్రిటిషర్ల తో బిజెపిని పోల్చడానికి సీఎం రేవంత్ రెడ్డి కి సిగ్గుండాలి... ● కాంగ్రెస్ ను స్థాపించిన బ్రిటిష్ వాళ్లపైన సీఎంకు మమకారం ఎక్కువైంది. ● భవిష్యత్తులో ఇక కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయద్దనే విధంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుంది.. ● బిజెపిపై రేవంత్ రెడ్డి చేస్తున్న అహంకార వ్యాఖ్యలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు. ● బిజెపి ఎక్కడుందనీ అవహేళనగా మాట్లాడిన గత సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకుంటున్నారు.. ● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..

**హుజూరాబాద్,ఏప్రిల్12(పీపీడబ్ల్యూ న్యూస్):** దేశ హితం కోసం పుట్టిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం, బిజెపి పట్ల ప్రజలకున్న విశ్వాసం, నమ్మకంతోనే 44 ఏళ్లలో దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు విస్తరించిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ గావ్ చలో అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా శనివారం రోజున బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణంలోని ఇప్పల నర్సింగాపూర్ గ్రామంలో గావ్ చలో బస్తీ చలో ప్రోగ్రాం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిజెపిని అడుగుపెట్టనీయమని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఈ సందర్భంగా ఫైర్ అయ్యారు. దేశం కోసం, ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిజెపిని సీఎం రేవంత్ రెడ్డి వ్యతిరేకిస్తూ, బ్రిటిష్ వాళ్ళ కంటే బిజెపి ప్రమాదకరమని




వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. దేశాన్ని దోచుకున్న బ్రిటిష్ వాళ్లు సీఎం రేవంత్ రెడ్డికి గొప్పవాళ్లుగా కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని స్థాపించిన బ్రిటిష్ వాళ్లపై సీఎం రేవంత్ రెడ్డికి మమకారం ఎక్కువై వారిని కీర్తించే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇలాగే గతంలో బిజెపి గురించి హేళనగా మాట్లాడిన కెసిఆర్ కు బిజెపి శక్తి ఏంటో తెలిసి వచ్చి ఆయన ఫామ్ హౌస్ లో రెస్ట్ తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. బిజెపి తెలంగాణలోని ప్రతి గడపగడపకు చేరుకొని, ప్రజల గుండెల్లో నిలిచిందనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుంచుకొని మాట్లాడితే మంచిదన్నారు. అహంకారంతో మాట్లాడుతున్న రేవంత్ రెడ్డికి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 16 నెలల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలకు విసుగు వచ్చిందని, భవిష్యత్తులో ఇక తెలంగాణలో కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయద్దనే కృత నిశ్చయానికి ప్రజలు వచ్చారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పుకుంటూ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ఏకాత్మత మానవతావాదం , అంత్యోదయ భావనతో ప్రేరణ పొందిన బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లోని సంకీర్ణ ప్రభుత్వాలతో కలిసి అంత్యోదయ మార్గంలో నిరంతరం ముందు కొనసాగుతుందన్నారు. చిట్ట చివరి పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అంత్యోదయ విధానం తో ఏకత్మత మానవతావాదం ఆచరణగా, జాతీయ వాదమే సిద్ధాంతంగా కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి యే అన్నారు. 44 ఏళ్ల కటోర శ్రమ, పోరాటం త్యాగాలతో పార్టీ స్థాయికి ఎదిగిందని, ఈ స్థాయికి పార్టీని తీసుకురావడానికి ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, వారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ ధ్యేయంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఎంతో విశ్వాసం ఉందని, అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు, ఆరు రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షాలతో కలిపి (ఎన్ డి





ఏ) ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రోగ్రాంలో భాగంగాదేవాలయ సందర్శన, దేవాలయ స్వచ్ఛత, రచ్చబండ కార్యక్రమం, నర్సింగాపూర్ వీధుల గుండా బైక్ ర్యాలీ, అంగన్వాడీ సందర్శన, ఎమర్జెన్సీ సమయంలో అరెస్టయినా కర సేవకుల సన్మానం, బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, పట్టణ ఉపాధ్యక్షులు శక్తి కేంద్ర ఇన్చార్జ్ యాళ్ల సంజీవరెడ్డి మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి ఇప్పల నర్సింగాపూర్ 61,62,63 బూత్ అధ్యక్షులు పల్లె వీరయ్య, యాళ్ల లీల,బొడ్డు మహేష్, కార్యక్రమం కోఆర్డినేటర్లు గంగిశెట్టి ప్రభాకర్ పోతుల సంజీవ్ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు,పడారి కొమురయ్య, సబ్బని రమేష్,యాంసాని శశిధర్,నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, గుర్రం సంతోష్ కోలిపాక వెంకటేష్,గూడూరి రాం రెడ్డి,గూడూరి మల్ల రెడ్డి, యాళ్ల కొండల్ రెడ్డి,పడారి కొమురయ్య, వేముల హృతిక్, బోరుగాల అజయ్,యాళ్ల రాజిరెడ్డి,గాజ తిరుపతి,పిల్లి రాజు,మార్క మొగిలి,బొల్లావేణి మల్లయ్య ,కంప రాజు,పిల్లి చంద్రమొగిలి,దోరి ఐలయ్య , పడారి అనిల్,గోస్కుల శ్రీనివాస్,గోస్కుల అజయ్ గోవిందుల అజయ్, గోవిందుల రంజిత్, యాళ్ల రాజు,పరకాల రాజు గుంపుల కిరణ్ ,పరకాల అఖిల్ ,తొర్రి మమతా, అరే శిరీష, పామిండ్ల మాళవిక, గాజ సరిత , క్యాసవెంకటేష్ తాళ్లపల్లి దేవేంద్ర ఆవుల సదయ్య సబ్బని మాధవి మాటూరి స్వర్ణలత గంధం అనిల్ తాళ్లపల్లి హరీష్ అనిశెట్టి సాంబశివ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**మంథని:ఏప్రిల్ 12(పీసీడబ్ల్యూ న్యూస్):** పటేల్ ఐ కేర్ మంథని వారి సహకారంతోరొంపికుంట మెగా ఉచిత వైద్య శిబిరం.శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున పెద్దపల్లిజిల్లా కమాన్పూర్ మండలోని రొంపికుంట గ్రామంలో పటేల్ ఐ కేర్ మంథని వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. మరియు సన్ రైస్ హాస్పిటల్ కరీంనగర్ సౌజన్యంతో గుండె సంబంధం ఈ సీ జీ, బి పి, మధుమేహ పరీక్షలు బ్లడ్ షుగర్, వెయిట్ ( బరువు ) మెడిసిన్, శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అప్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్ సహకారంతో కమాన్పూర్ మండలోని రొంపికుంట గ్రామంలో మెగా ఉచిత వైద్య సేవలు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో రొంపికుంట సర్పంచ్ మెడికల్ టెక్నిషియన్ బృందం పాల్గొన్నారు.

## లక్ష కిలోమీటర్ల రతయాత్ర కరపత్ర ఆవిష్కరణ

- విశారదన్ మహారాజ్



**కాటారం ఏప్రిల్ 12(పీసీడబ్ల్యూ న్యూస్):** బి సి, ఎస్ సి, ఎస్ టి, జె ఎ సి ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ లో ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజు డా.విశారదన్ మహారాజ్ చేపడుతున్న లక్ష కిలోమీటర్ల మా భూమి రథ యాత్ర కి మంథని నియోజక వర్గం లో ఉన్న బహుజనులు,అగ్ర కుల ప్రజాస్వామ్య వాదులు భారీగా తరలి రావాలి అని చిట్యాల శ్రీనివాస్ ధర్మ సమాజ్ పార్టీ మంథని నియోజక వర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే కాటారం మండల అధ్యక్షుడు కొరాళ్ళ శ్యామ్,మండల కార్యదర్శి బొల్లి సురేష్,మంతెన రవీందర్, డి ఎస్ పి నాయకులు కోరాళ్ళ శ్రీకాంత్,మల్లేష్, తరుణ్ తది తరులు పాల్గొన్నారు.

## ఇంటి ముందు తిరగవద్దు అని వ్యక్తిపై మూకుమ్మడిగా అకారణ దాడి

- 100కు డయల్ చేసి,నాకు ప్రాణహాని ఉంది న్యాయం చేయండి: బాధితుడు రాయుడు ఆవేదన



**గద్వాల, 12(పీసీడబ్ల్యూ న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా కెటిదొడ్డి మండలం ఈర్లబండ గ్రామంలో మా ఇంటి ముందు నుంచి మలమూత్ర విసర్జనకు వెళ్లడానికి తిరగవద్దు అనే నెపం తో ఓ వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తీవ్రంగా దాడి చేశారు. గాయపరిచిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకెళ్తే,కేటీదొడ్డిలోని ఈర్లబండ గ్రామానికి చెందిన మద్దెల వెంకటన్న,మద్దెల వీరన్న, మద్దెల రంగన్న,మద్దెల నాగరాజు,మద్దెల మాణిక్యమ్మ అనే వ్యక్తులు కలిసి మా ఇంటి ముందు నుంచి మలమూత్ర విసర్జన కు వెళ్లడానికి వీళ్లేదని,మీరు వెళ్ళితే మా ఇంటిముందు బురద అంటుతుందని అదే గ్రామానికి చెందిన రాయుడు అనే వ్యక్తిని తీవ్రంగా ముకుమ్మడిగా,కట్టెలు, రాళ్లతో, అకారణంగా దాడి చేశారు.వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితుడు రాయుడు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## 'మాన్ ప్లస్ హమ్మెల్-పట్టోన్స్ ఇంక్' భాగస్వామ్యం

**హైదరాబాద్,12(పీసీడబ్ల్యూ న్యూస్):** వడపోత వ్యవస్థలను అందించడంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సంస్థలలో ఒకటైన మాన్ ప్లస్ హమ్మెల్, ఎల్జి ఎక్విప్మెంట్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన పట్టోన్స్ ఇంక్ తో భాగస్వామ్యం చేసుకున్నట్లు మాన్ ప్లస్ హమ్మెల్ తయారీ ఇంజనీరింగ్ సీనియర్ మేనేజర్ స్టీవెన్ ఓవెన్స్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ భాగస్వామ్యం ద్వారా ఎల్జి యొక్క అధునాతన గాలి కంప్రెసర్‌లు, డ్రైయర్‌ల తో శక్తివంతమైన కొత్త వ్యవస్థ, గణనీయమైన రీతిలో ఖర్చు ఆదా చేయటంతో పాటు మెరుగైన ఉత్పత్తి సామర్థ్యం నాణ్యతకు దారి తీసిందన్నారు.




## ఇన్ డోర్, అవుట్ డోర్ క్రీడా అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య

● ముందుగా బాలసముద్రంలోని రూ.41 లక్షలతో స్విమ్మింగ్ పూల్ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన ● రూ. 68 లక్షలతో DSA స్టేడియం ప్రత్యేక మరమ్మతులు సుందరీకరణ పనులకు శంకుస్థాపన ● రూ.34 లక్షలతో జిమ్నాస్టిక్ హాల్ ప్రత్యేక మరమ్మత్తు పనులకు శంకుస్థాపన ● రూ.90 లక్షలతో వార్మ్ అప్, లాంగ్ జంప్ ట్రాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన





**హనుమకొండ, ఏప్రిల్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ లోని ఇన్ డోర్ అవుట్ డోర్ క్రీడా అభివృద్ధి పనులకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. శనివారం నూతనంగా నిర్మిస్తున్న రెస్లింగ్, కబడ్డీ హాల్స్ పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం జె.న్ స్టేడియం అభివృద్ధి పనులకు సంబంధించి మ్యాప్ ను అధికారులతో కలసి ఎంపీ పరిశీలించారు.అనంతరం ఎంపీ డా.కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో వరంగల్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చేందుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యంతో పాటు క్రీడల అభివృద్ధి కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని, ఈ క్రమంలో స్టేడియాలను నిర్మిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. నేటియువత ఉద్యో గాలతో పాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపరిహారం చెల్లిస్తాం

● ఇండ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం: మంత్రి సీతక్క





**ములుగు జిల్లా, ఏప్రిల్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోవిందరావుపేట మండల కేంద్రంలో గత 7 తేదీ రోజున వడగళ్ల వాన అకాల వర్షం కారణంగా పలు రకాల పంటలను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క )అన్నారు శనివారం గోవిందరావుపేట మండలం దుంపలగూడెం గ్రామంలో కలెక్టర్ దివాకర్ టిఎస్ గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో రైతులు వర్ష బాధిత కుటుంబాలతో సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల పలు మండలాల్లో అకాల వర్షం కారణంగా నోటి కాడికి వచ్చిన పంట దెబ్బ తినడం బాధాకరమని ఇదే సందర్భంలో పలు రకాల ఇండ్లు కూలిపోవడం జరిగిందని అన్నారు వర్షం అనంతరం జిల్లా యంత్రాంగం నష్టపోయిన పంట వివరాలు సేకరణ కూలిపోయిన ఇండ్ల వివరాల సేకరణలో నిమగ్నమైందని పూర్తి వివరాల సేకరణ అనంతరం నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు రైతులకు బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ నుండి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని సీతక్క హామీ ఇచ్చారు అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా వంట సామాగ్రి తో పాటు 2 వేల 5 వందల రూపాయల నగదు అందజేయడం జరిగింది కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆర్డిఓ వెంకటేష్ మండల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది





## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు

**మహబూబాబాద్: 12(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ నందినగర్ లో మాజీమంత్రి సత్యవతి రాథోడ్ మేనకోడలు, బిఆర్ఎస్ నాయకులు గుగులోత్ శ్రీరాంనాయక్ సోదరి కృష్ణవేణి- మోతీలాల్ నాయక్ (ఐ.ఆర్.ఎస్) నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ రాజకీయపార్టీల ముఖ్య నాయకులు నూకల శ్రీరంగారెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బండి వెంకటరెడ్డి, మూల మధుకర్ రెడ్డి, గార్లపాటి వెంకటరెడ్డి, కొమ్మినేని రవీందర్, కొంపెల్లి శ్రీధర్ రెడ్డి, నెహ్రూనాయక్, పెద్ద తండ తాజా మాజీ సర్పంచ్ గుగు లోతు వనజ శ్రీరామ్, బొడ శ్రీను, అల్లూరి కిషోర్ వర్మ, బొమ్మకంటి వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యూఏఈలో విజేతగా నిలిచిన వెల్లుల గ్రామ యువకుడు




**కోరుట్ల ఏప్రిల్ 12(పీసీడబ్ల్యూ న్యూస్):** యూఏఈ అబుదాబి లో ఉన్న వె ల్లుల్ల గ్రామవాసి బత్తిని రాజాగౌడ్ నాడు సామాజిక కార్యక్రమాలు చేసి మారుమూల గ్రామాల్లోప్రజలను చైతన్యవంతులను చేసి ఎమ్మెల్యే ఎంపీ మినిష్టర్ సేవా సంస్థలతో జి ల్లా స్థాయిలో "గ్రామీణ కళజ్యోతి" అవార్డు,రాష్ట్ర స్థాయిలో డాక్టర్ ఏ పీజే అబ్దుల్ కలామ్ అవార్డు, అంతర్జాతీయ స్థాయలో సౌదీ అరేబి యా బెస్ట్ సింగర్ అవార్డు ఇవే కా కుండా మరో 49 అవార్డులు అందు కున్నాడు రాజాగౌడ్ నేడుయూఏ ఈ గల్ఫ్ కం కార్మిక గీత ఆలాపన పదవ వార్షికోత్సవ సందర్భంగా యూఏఈ లో ఉన్న గల్ఫ్ కార్మికుల కోసం పాటల పోటీలు నిర్వహించి న మా గల్ఫ్ కమ్ ఇందులో థర్డ్ ప్రైజ్ సింగర్ అవార్డ్‌కు విజేత గా నిలిచిన ప్రస్తుత ప్రవాసి మిత్ర లేబ ర్ యూనియన్ యూఏఈ అధ్యక్షు లు బత్తిని రాజగౌడ్ మాట్లాడుతూ ఎంతో సంతోషంగా ఉంది అని అ న్నారు ఈ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న మా గల్ఫ్ వారికి ధన్యవాదాలు తె లిపిన లేబర్ యూనియన్ యూఏ ఈ అధ్యక్షులు బత్తిని రాజ గౌడ్.జా తీయ, అంతర్జాతీయస్థాయిలోగల్ఫ్ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉన్నాడు.లేబర్ అధ్యక్షులు బత్తిని రాజగౌడ్.

## పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల ఏప్రిల్ 12(పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమాన్ జయంతి సందర్భంగా నియోజకవర్గంలో పలు ఆంజనే య స్వామి ఆలయలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.ఈ సందర్బంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనా లు అందజేశారు.రామభక్తుడు, వా యునందనుడు, పవనసుతుడు అ యిన ఆంజనేయుడి అనుగ్రహం ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాల నిహనుమంతుడి దీవెనలతో కోరు ట్ల నియోజకవర్గ ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మె ల్యే సంజయ్ కోరుకున్నారు



# ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం

- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్ష

**హనుమకొండ, ఏప్రిల్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, మహిళా, శిశు సంక్షేమ శాఖలపై మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ.. రోడ్డు అభివృద్ధి పనులను చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత టెండర్ దారులను బ్లాక్ లిస్టు లో పెట్టాలన్నారు. రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి బేషజాలు లేకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద జిల్లా అయిన వరంగల్ ను అభివృద్ధి చేసుకోవడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు



సమన్వయంతో కృషి చేద్దామన్నారు. ఎస్సీ డెవలప్మెంట్ కింద ఇచ్చిన సిసి రోడ్లను అధికారులు పూర్తి చేయాలన్నారు. అధికారులు కాంట్రాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తయ్య విధంగా దృష్టి సారించాలన్నారు. పనులకు సంబంధించిన బిల్లులను చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. వారం రోజుల్లో అన్ని టెండర్లు పూర్తిచేసుకుని పనులను ప్రారంభించాలన్నారు. రోడ్లు ఇక అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టడానికి సమీక్ష సమావేశాన్ని అధికారులతో నిర్వహించినట్లు పేర్కొన్నారు. పనులు నాణ్యతగా ఉంటేనే బిల్లులు చెల్లిస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బాగా పనిచేసిన కాంట్రాక్టర్లకు మిగతా చోట్ల పనులను అప్పగిస్తామన్నారు. గడువును నిర్ణయించుకొని పనులు పూర్తయ్య విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తికానిచోట్ల పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. గ్రామాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ట్యాంకుల మరమ్మతులు ఉన్నట్లయితే సత్వరమే చేయించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్య తక్కువ ఉన్నచోట్ల సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి అనితా రామచంద్రన్ కు సూచించారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర సౌకర్యాలను సమకూర్చే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తన నియోజకవర్గం లో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కంకర వేసిన రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు పూర్తి అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. జనగామ జిల్లాలో రోడ్లు, ప్రభుత్వ భవనాలు, వంతెన, ఇతర అభివృద్ధి పనులు, సమస్యలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తమ నియోజకవర్గాలలోని అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను పూర్తిచేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నగరంలోని అంగన్వాడి కేంద్రాల్లో సరైన వసతులు లేవని, వసతులు కల్పించాలని ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వరంగల్ మహబూబాబాద్ ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పంచాయతీరాజ్ ఈఎన్సీ కనక రత్నం, ఆర్డబ్ల్యూఎస్ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా కు సంబంధించిన అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బిజెపికి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం ....

- దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిన బిజెపి....
- కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని బిజెపి కైవసం చేసుకుంది.
- ఇద్దరు ముఖ్యమంత్రి అభ్యర్థులను కామారెడ్డి లో ఓడ గొట్టింది బిజెపియే.
- బిజెపిని అడుగుపెట్టనీయమనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం..
- బిజెపి యాడుందని విర్రవీగిన కేసీఆర్ అడ్రస్ లేకుండా పోయిండు...
- కాంగ్రెస్ ముక్త్ భారత్ కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం పోరాటం....
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర...









**కరీంనగర్,ఏప్రిల్12(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం, 44 ఏళ్ల కఠోర శ్రమ , పోరాటం, త్యాగాల తో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ లో గావ్ చలో-బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరు లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో, జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, అలుగునూరు- 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఇటీవల బీజేపీని అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రెవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఆయన బిజెపి చేతిలో ఓడిపోయారన్నారు. సిట్టింగ్ ఎంపీగా ఉన్న మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని, సొంత జిల్లా మహబూబ్ నగర్ లో పార్లమెంటు స్థానాన్ని బీజేపీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని కూడా బిజెపి కైవసం చేసుకుందనే విషయాలు మరిచిపోయి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని. విమర్శించారు.2 కేంద్ర మంత్రులు, 8ఎంపీలు, 8 ఎమ్మెల్యేలు , ముగ్గురు ఎమ్మెల్సీల బలంతో సత్తా చాటి చెప్పే విధంగా, ప్రజా ఆశీస్సులతో అన్నింట విజయం సాధించే దిశలో అడుగులు వేస్తున్న బిజెపిని, అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగల్బాలు పలుకుతు, పగటి కలలుకంటున్నారని ఘాటుగా విమర్శించారు. బీజేపీ బ్రిటిష్ వారికన్నా ప్రమాదకరమని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం దేశ ప్రజల ను అవమానించడమే %శ్రీ%న్నారు. దేశం మొత్తానికి మూడు పర్యాయాలు బీజేపీని అధికారంలోకి తీసుకురావడం నేటి రాజకీయ పరిస్థితుల్లో మామూలు విషయం కాదని, బిజెపి పట్ల అన్ని వర్గాల ప్రజలకు ఉన్న నమ్మకం విశ్వాసం, ఆదరణ తో నే ఇది సాధ్యమైందన్నారు. నేషన్ ఫస్ట్ మంత్రంతో దేశం కోసమే అంకితమైన బిజెపి పార్టీని బ్రిటిషర్ల కంటే ప్రమాదమని రేవంత్ రెడ్డి మాట్లాడడానికి కొంచమైనా సిగ్గుండాలన్నారు. 60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పాలనలో, 2014 నుండి దేశాన్ని నడిపిస్తున్న ప్రధాన మోడీ పాలన మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ స్పష్టంగా అర్థమైందన్నారు. అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. ప్రస్తుతం బీజేపీ దేశాన్ని కాంగ్రెస్ వలయం నుండి విముక్తం చేయాలని సంకల్పించిందన్నారు. ఆ దిశలోనే బిజెపి రాజీలేని పోరాటం కొనసాగిస్తూ, దేశంలోని 16 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలు, ఆరు రాష్ట్రాల్లో ఎన్డీఏ భాగస్వామ్య ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు. బిజెపిని అడుగుపెట్టనీయమన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు దీటుగానే బిజెపి గట్టి సమాధానం చెబుతుందని , కాంగ్రెస్ ముక్త్ భారత్, కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ కోసం బిజెపి నిరంతర పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణలో బిజెపి యాడుందన్న గత ముఖ్యమంత్రి కెసిఆర్ అడ్రస్ నేడు గల్లంతయిందన్నారు. కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయలేని దుస్థితికి వచ్చిందని, కమలం శక్తి ఏంటో కెసిఆర్ కు తెలిసి వచ్చిందన్నారు. బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని, ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణలో ఇక కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయవద్దనే ఆలోచనకు ప్రజలు వచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అలుగునూరు 133,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య పాల్గొన్నారు.

## జిల్లాలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ, ఏప్రిల్ 12(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏప్రిల్ 14 వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు.శనివారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయం లో అంబేద్కర్ 134 వ జయంతి సభ గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ,అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమీటీ చైర్మెన్ అంకేశ్వరపు రాంచందర్ రావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమీటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్, యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు, కమీటి వైస్ చైర్మన్ గద్దల సుకుమార్ మాదిగ, యంఎస్పి జిల్లా అధ్యక్షులు,కమిటి వైస్ చైర్మన్ బండారి సురేందర్ లు మాట్లాడుతూ.. హనుమకొండ పట్టణ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి ఉదయం 8:30 గంటలకు పూలమాలాంకరణ నిర్వహించి,అనంతరం అంబేద్కర్ భవన్ లో ఉదయం 9:00 గంటలకు జయంతి సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలు, ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు, ప్రజా స్వామిక వాధులు,అంబేద్కర్ వాధులు,విద్యార్థులు, మేధావులు, మహిళలు,కార్మికులు,కర్షకులు,అధికారులు సకాలంలో హాజరై అంబేద్కర్ 134 వ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డి డి శ్రీలత,అనిల్ తదితరులు పాల్గోన్నారు.



# బాల్యవివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టండి

**• అంగన్వాడి కేంద్రాలు దేశంలోనే నంబర్ వన్ గా ఉండేందుకు కృషి చేయాలి**

**• రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**



**హనుమకొండ, ఏప్రిల్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సిడిపివోలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర మహిళా, శిశు , దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీ లతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జిల్లా సంక్షేమ అధికారులు, సీడీపీవోలు, ఇతర అధికారులతో మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి,మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో మారుమూల గ్రామమైన రాయినిగూడెంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని అనితా రామచంద్రన్, కాంతి వెస్లీ లతో కలిసి ప్రారంభించిన్నట్లు పేర్కొన్నారు . బాల్య వివాహాలు జరగకుండా చూడడమే అందరి లక్ష్యం కావాలన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు వయసుకు తగినట్లుగా సరైన బరువు, ఎత్తు ఉంటున్నారా లేదా అంగన్వాడి కార్యకర్తలు చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్నటువంటి ఆహారాన్ని ఇష్టంగా తింటున్నారా లేదా అనే విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. బాలమృతాన్ని పిల్లలు ఇష్టంగా తినడం లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. చిన్నారులు ఇష్టంగా తినే ఆహారంపై దృష్టి పెట్టాలన్నారు. చిన్నారులు ఇష్టంగా తినే ఆహారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి సిడిపిఓలు, అంగన్వాడి కార్యకర్తలు, కాయాలతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు . అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లల్లో ఎదుగుదల ఉండేలా చూసుకోవాలని, చిన్నారుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మళ్లీ వచ్చే ఏడాది కూడా నిర్వహిస్తామని అన్నారు. కొత్తగూడలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించగా ఆ కేంద్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో అనేక సదుపాయాలను కల్పిస్తున్నామని, అంగన్వాడీ కేంద్రాల గురించి ప్రజలకు అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఏమీ ఉండవనే భావనతో చిన్నారులను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టిక ఆహారంతో పాటు యూనిఫామ్స్, స్కూల్ బుక్స్, ఆట వస్తువులను ఇస్తున్నామని , అయినా డబ్బులు పెట్టి ప్రైవేట్ పాఠశాలలకు చిన్నారులను పంపిస్తున్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో కల్పిస్తున్న సదుపాయాలను గురించి గ్రామస్తులకు అంగన్వాడీ కార్యకర్తలు తెలియజేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను సందర్శించాలని గ్రామస్తులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలను ఆహ్వానించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను సందర్శించినప్పుడే గ్రామస్తులందరికీ అక్కడ సదుపాయాల గురించి తెలుస్తుందన్నారు. అంగన్వాడి కేంద్రాల వద్దకు వచ్చే బాలింతలు, గర్భిణీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకునే విధంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించాలన్నారు . అంగన్వాడి కేంద్రాలలో కచ్చితంగా తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సదుపాయాలు ఉండాలన్నారు. ఈ మూడు సదుపాయాలు లేని అంగన్వాడి కేంద్రాలను గుర్తించి వీలైనంత త్వరగా వాటిని కల్పించాలని అధికారులకు సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తల పనితీరు బాగుందని అన్నారు. దేశంలోనే మన అంగన్వాడి కేంద్రాలు, చిన్నారులు నెంబర్ వన్ అనే విధంగా పనిచేయాలన్నారు. పేదవాళ్లే అంగన్వాడి కేంద్రాలకు వస్తున్నారని అన్నారు. వాళ్లకు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆటలు పాటల ద్వారా విద్యాబుద్ధులు అందించాలన్నారు. సమ్మర్ హాలిడేస్ విషయమై కూడా చర్చిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు సమావేశాన్ని నిర్వహించి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కేంద్రం, రాష్ట్రం నుండి ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలోనూ వివాహ వయసు రాని బాలికలకు అక్కడక్కడ వివాహాలు జరుగుతున్నాయ ని, అలాంటి వాటిని పూర్తిగా నిర్మించాలన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిర్దిష్ట ప్రణాళికతో బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలన్నారు. ఏ ఏ ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతున్నాయో దృష్టి సారించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బాల్య వివాహాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా కృషి చేయాలి. పిల్లల్లో వైకల్య సమస్యలు ఉన్నట్లయితే వారిని గుర్తించాలన్నారు. పిల్లల్లో వైకల్య సమస్యలు ఉన్నాయా లేదా తెలుసుకునేందుకు క్లినికలుగా వైద్యుల ద్వారా గుర్తించే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకో వాలన్నారు. సౌకర్యాలు లేని చోట్లా ఆరు నెలల్లో పూర్తి చేయాలన్నారు. 2025-26 సంవత్సరానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల గురించి సీడీపీవోలు, జిల్లా సంక్షేమ అధికారులు సమీక్ష చేసి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, వరంగల్ ఉమ్మడి జిల్లా సంక్షేమ అధికారులు, సిడిపివోలు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన గద్వాల బార్ అసోసియేషన్ కార్యవర్గానికి శుభాకాంక్షలు

**జోగులాంబ,ఏప్రిల్ 12 (పిసిడబ్ల్యూ న్యూస్):** జోగులాంబ గద్వాల బార్ అసోసియేషన్ ఎన్నోసార్లు ఎన్నికలు జరిగాయి.కానీ ప్రతిసారి జరిగిన ఎన్నికలు వేరు ఈసారి జరిగిన ఎన్నిక వేరు ఇప్పుడు జరిగిన ఎన్నిక ఒక లక్ష్యం కోసం ఒక డిమాండ్ కోసం జరిగిన ఎన్నికగా భావించవచ్చు.ఈ మధ్యనే నూతనంగా ప్రభుత్వం జిల్లా కొత్త కోర్టు భవన సము దాయమును నిర్మించాలని 80 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే.అయితే కోర్టుని ఎక్కడ నిర్మించాలనే విషయములో వివాదం చెలరేగి రెండు వర్గాలుగా చీలిన న్యాయవాదులు,ప్రజల సౌకర్యార్థం కోర్టు భవన సము దాయమును గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలోనే పి జె పి క్యాంపులోనే నిర్మించాలని డిసెంబర్ నెలలో సుమారు 14 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసిన విషయం తెలిసిందే,ఆ సందర్భంగా డాక్టర్,ఎంపీ మల్లు రవి,అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్,సంపత్ కుమార్,దీక్ష విరమింప చేశారు.ఈ దీక్షకు బిజెపి పార్టీ నుండి డీకే.అరుణమ్మ కాంగ్రెస్ పార్టీ నుండి సరితమ్మ దీక్షకు మద్దతు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు,సిపిఐ, సిపిఎం నాయకులు అప్పటి దీక్షా శిబిరంలో కూర్చుని సంపూర్ణ మద్దతు ప్రకటించారు.దీక్షను విరమించిన సందర్భంగా నూతన సంవత్సర కానుకగా కోర్టుకు భవనాలను గద్వాలలోనే నిర్మింప చేస్తామని బహిరంగ ప్రకటన చేశారు.కోర్టు భవనాలను అనంతపూర్ గుట్టల్లో ప్రజలకు ఏమాత్రం సౌకర్యంగా లేని దూర ప్రాంతాలలో నిర్మింప చేయడానికి పూనుకున్న శక్తులను ఓడించి ప్రజల కోరికను మరోసారి ప్రభుత్వం ముందు ఉంచడానికి జరిగిన ఎన్నికగా ఈ ఎన్నికను భావించవచ్చు.ఇప్పటికైనా బేషాలకు పోకుండా నూతన కోర్టు భవనాలను గద్వాల పట్టణములోనే నిర్మించడానికి ప్రజల కోరికను మన్నించడానికి సిద్ధం కావాలని అటువంటి దిశగా ఈ నూతన బార్ కార్యవర్గము పూనుకుంటుందని గతంలో మాదిరే అన్ని వర్గాల అన్ని పార్టీల అఖిలపక్షం మీ వెంట ఉంటుందని గతంలో మీ పోరాటాన్ని ముందుకు తీసుకుపోయిన విధంగానే భవిష్యత్తులో ప్రజల అవసరార్థం కోర్టు భవనాలను గద్వాలలోనే నిర్మించడానికి ఈ ఎన్నిక ఉపయోగపడుతుందని ఆశిస్తున్నారు.

## మొక్కలే శ్వాసగా...మొక్కలే ఆశగా జీవించిన వనజీవి పద్మశ్రీ రామయ్య గుండెపోటుతో మృతి

**• కోటి మొక్కలు నాటి రికార్డు సృష్టించిన ప్రకృతి ప్రేమికుడు**

**ఖమ్మం,ఏప్రిల్12:** మొక్కలే శ్వాసగా...మొక్కలే జీవితంగా..మొక్కలే ప్రాణంగా బతికిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారంచేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాల్లో మొక్కలు నాటారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.



## అన్నదాతను దెబ్బతీస్తున్న అకాల వర్షాలు

**• దళారుల ప్రమేయంతో దక్కని మద్దతు ధరలు • సకాలంలో ధాన్యం సేకరించలేక పోతున్న ప్రభుత్వం**



**నిజామాబాద్,ఏప్రిల్12:** తీవ్రమైన ఎండలు, ఈదురు గాలుల బీభత్సం, అకాల వర్షాలతో ఆదరబాదరగా పంటలను అమ్మేసుకునేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఏర్పడింది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా..ఎలాంటి ప్రయోజ నం ఉండదని రైతులు అంటున్నారు. అన్నదాతల అవసరాలు, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ఈ యేడు మొక్కజొన్న పంట కొనుగోళ్లపై సందిగ్ధ పరిస్థితులే కనిపిస్తున్నాయి. ప్రభుత్వం వరికి ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని చెప్పడంతో జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలనే ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, తదితర పంటలు సాగయ్యాయి. సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగం పంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదంటున్నారు. కొన్ని జిల్లాల్లో మార్క్‌ఫెడ్ అధికారులు సగం పంటలను మాత్రమే కొనుగోలు చేసి టార్గెట్ పూర్తయ్యిందని ప్రకటించుకు న్నారు. ఇలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా ముందుచూపుతో వ్యవహరిస్తే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటి వరకు కొనుగోలు పక్రియను మొదలు పెట్టకపోవడంతో మద్దతు ధర కొందరికే దక్కే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారు లను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటు న్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపె డుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతేడాది రైతులు ఆందోళనలు, ధర్నా లు, నిరసనలు చేపట్టడంతోనే దిగొచ్చిన ప్రభుత్వం.. చివరి సమయంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాలకు పంట దిగుబడులు తడవడంతో మద్దతుధరలో కోతలు విధించారు. చేతికొచ్చిన పంటను చేనులోనే కుప్పలుగా పోసి అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. వాతావరణం సహకరించకుంటే దిగుబడులు చేతికొచ్చినా.. కష్టంగానే ఉంటుందని వాపోతున్నారు. ఈదురుగాలుల బీభత్సం, అకాల వర్షాలకు పంట దిగుబడులు తడిసిపోయే అవకాశం ఉందని, మరో పక్షం రోజుల్లో అకాల వర్షాలు, ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## విదేశీ విద్యార్థులపై ట్రంప్ వీరంగం

వలసదారులు, విదేశీ విద్యార్థుల విషయంలో అగ్రరాజ్యం ఆంక్షలు మరీ మితిమీరుతున్నాయి. పేరుకు ప్రజాస్వామిక దేశమే అయినా, పెత్తందారీ పోకడలు పోతూ విదేశీయులను ముప్పుతిప్పలు పెడుతోంది. ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే అక్రమ వలసదారులపై విరుచుకుపడటం మొదలుపెట్టారు. తమ దేశానికి వచ్చి ఇక్కడే తిష్ఠ వేసుకుని కూర్చుని, ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నారనే ఆగ్రహంతో అక్రమ వలసదారుల్ని యుద్ధవిమానాల్లో ఆయా దేశాలకు తిప్పి పంపించిన ట్రంప్ మహాశయుడు అంతటితో ఆగలేదు. తమ యూనివర్సిటీల్లో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులను ఎలా క్షోభపెట్టాలా అనేది ఇప్పుడు ఆయన ఎజెండాలో ప్రధానంశమైంది. లేనిపోని ఆంక్షలు విధిస్తూ, విద్యార్థులను వెనక్కు పంపే బృహత్తర కార్యక్రమానికి ఆయన తెరతీశారు. సామాజిక మాధ్యమాల్లో యూదు వ్యతిరేక పోస్టులు పెట్టినా, వాటిని లైక్ చేసినా, షేర్ చేసినా తప్పేనంటోంది ఆయన ప్రభుత్వం. అంతేకాదు, వేగంగా వాహనం నడిపినా వీసా రద్దు చేస్తామంటూ మతిమాలిన ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే విద్యార్థి వీసాల్లో కోత విధిస్తున్న అమెరికా ప్రభుత్వం, ఎలాగోలా వీసా సంపాదించి వివిధ యూనివర్సిటీల్లో చదువుకుంటున్న విద్యార్థులపైనా ప్రతాపం చూపిస్తూండటంతో పరిస్థితి గందరగోళంగా మారింది. విద్యార్థి వీసాల్లో అమెరికా కోత విధించడం బైడెన్ హయాంలోనే మొదలైనా, ట్రంప్ ఆ విధానాన్ని మరింత దూకుడుగా ముందుకు తీసుకువెళ్తున్నారు. గత ఏడాది 40 శాతం వీసాలు తిరస్కరణకు గురి కాగా, ఈ ఏడాది ఆ సంఖ్య రెట్టింపునకు పైనే ఉంటుందని అంచనా. స్టూడెంట్ వీసాలు మొదలు గ్రీన్ కార్డు దరఖాస్తుదారుల వరకూ అందరిపైనా నిఘా పెడుతోంది. పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్, లెబనాన్ హెజ్బొల్లా, యెమెన్ హుతీల గ్రూపులను అమెరికా చాలాకాలం క్రితమే ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించింది. వీటికి మద్దతుగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే యూదు వ్యతిరేక చర్యలుగా పరిగణించి, వీసాలు రద్దు చేస్తామంటోంది. ఉగ్రవాద గ్రూపులకు మద్దతు పలకడం నేరమే కావచ్చు, కానీ, అందుకు ఏకంగా వీసాలు రద్దు చేసి, విద్యార్థుల్ని స్వదేశాలకు తిప్పిపంపడం దారుణం. గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను సామాజిక మాధ్యమాల్లో ఖండించిన పాపానికి కొందరు విద్యార్థుల వీసాలు రద్దు కావడం ట్రంప్ ప్రభుత్వం తెంపరితనానికి పరాకాష్ఠ. ఒక్క గత నెలలోనే అమెరికా ప్రభుత్వం 300 మందికి పైగా వీసాలను రద్దు చేయడం ఈ సందర్భంగా గమనార్హం. చూడబోతే, వీసాలను రద్దు చేసి, విదేశీ విద్యార్థులకు గేట్లు మూయడమెలా అనే అంశంపై ట్రంప్ మహాశయుడు పిహెచ్‌డి చేస్తున్నట్లు కనిపిస్తోంది.